


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
ఫిబ్రవరి 18, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



### కుంభమేళాలో కొనసాగుతున్న భక్తుల తాకిడి...

### 52 కోట్ల మంది పుణ్యస్నానాలు

- ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న మహాకుంభమేళాకు రికార్డుస్థాయిలో భక్తులు
- జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా
- ఈ నెల 26 వరకు కొనసాగనున్న ఆధ్యాత్మిక కార్యక్రమం



### ఢిల్లీని వణికించిన భూకంపం.. ఉత్తర భారతదేశంలో పలు నగరాల్లో ప్రకంపనలు

- ఈ తెల్లవారుజామున 5.36 గంటల ప్రాంతంలో ప్రకంపనలు
- రిక్టర్ స్కేలుపై 4.0గా తీవ్రత గుర్తింపు
- ఢిల్లీలో భూమికి 5 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం గుర్తింపు
- ఘజియాబాద్‌లో ఊగిపోయిన భవనం

# వెంటనే కొత్త రేషన్‌కార్డులు: సీఎం రేవంత్

- అర్హులందరికీ కార్డులు ఇవ్వాల్సిందే.. అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం
- దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగంగా పూర్తి చేయండి
- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేనిచోట వెంటనే మొదలుపెట్టండి
- మిగతా చోట్ల కోడ్ ముగియగానే కొత్త కార్డులు ఇవ్వాలని సూచన
- కొత్త రేషన్‌కార్డుల కోసం రూపొందించిన డిజైన్లను పరిశీలించిన ముఖ్యమంత్రి



హైదరాబాద్: రాష్ట్రంలో అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాల్సిందేనని, ఈ మేరకు కొత్త రేషన్‌కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలసి రేషన్‌కార్డుల జారీ అంశంపై సీఎం సమీక్ష నిర్వహించారు. కొత్త రేషన్‌కార్డుల కోసం ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులు, రేషన్‌కార్డుల్లో కొత్తగా పేర్ల చేర్పు, తొలగింపు కోసం వచ్చిన విజ్ఞప్తులపై ఆరా తీశారు. ప్రజాపాలన అర్జీలు, కులగణనతోపాటు గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులన్నింటినీ పరిశీలించే ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పలుమార్లు దరఖాస్తులకు

(మిగతా 2వ పేజీలో)




### ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో కీలక పరిణామం



### రాష్ట్రంలో 'కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో, ఊడుతుందో'.. బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



## హైదరాబాద్ పరిసరాల్లో ఫామ్ ప్లాట్ల కొనుగోలుపై హైడ్రా కమిషనర్ కీలక సూచన

- అనుమతులు లేని లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే ఇబ్బందిపడాల్సి వస్తుందని హెచ్చరిక
- ఫామ్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై నిషేధం ఉందన్న రంగనాథ్
- లక్ష్మీగూడలో ఫామ్ ప్లాట్ల పేరిట లేఔట్ చేసి అమ్ముతున్నారని ఫిర్యాదులు వచ్చాయని వెల్లడి

హైదరాబాద్ నగరంలో, చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్లాట్లు కొనుగోలు చేసే వారికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక సూచన చేశారు. ఫామ్ ప్లాట్ల పేరిట అనుమతులు లేని లేఔట్లలో ప్లాట్లను కొనుగోలు చేయవద్దని హితవు పలికారు. అనుమతులు లేని లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే ఆ తర్వాత ఇబ్బందులు పడాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఫామ్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై నిషేధం ఉందని, అయినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో అమ్మకాలు జరుగుతున్నట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలంలోని లక్ష్మీగూడ గ్రామ సర్వే నెంబర్ 50లోని 1.02 ఎకరాల్లో ఫామ్ ప్లాట్ల పేరిట లేఔట్ వేసి అమ్ముతున్నారంటూ హైడ్రాకు ఫిర్యాదు అందిందని రంగనాథ్ వెల్లడించారు. నిబంధనల మేరకు ఎక్కడా ఫామ్ ప్లాట్లను విక్రయించడానికి లేదని ఆయన వెల్లడించారు. ఫామ్ ల్యాండ్ అంటే 2 వేల చదరపు మీటర్లు లేదా 20 గుంటల స్థలం ఉండాలని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఫామ్ ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయరాదని స్టాంపులు అండ్ రిజిస్ట్రేషన్ శాఖకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.

## బర్డ్‌ఫ్లూ ఎఫెక్ట్.. చికెన్ సేల్స్ ఢమాల్

**ఇబ్బందుల్లో సెంటర్ నిర్వాహకులు**

- అమ్మకాలు తగ్గినా తగ్గని ధర
- తినేందుకు ముందుకు రాని ప్రజలు
- ఆదివారమైనా చికెన్‌కు దూరందూరం



జగిత్యాల: బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్‌తో చికెన్ అమ్మకాలు భారీగా తగ్గాయి. చికెన్ సెంటర్లు గిరాకీ లేక వెలవెలబోతున్నాయి. కోళ్లకు బర్డ్‌ఫ్లూ వ్యాపిస్తోందని, చికెన్ తినొద్దని ఇటీవల ప్రభుత్వం నుంచి ప్రకటన రావడంతో కొనుగోలుకు ఎవరూ ముందుకు రావడం లేదు. ఆంధ్రప్రదేశ్‌తోపాటు, కొన్ని జిల్లాలో బర్డ్‌ఫ్లూ కేసులు నమోదు కావడంతో ఉమ్మడి జిల్లాలో భయాందోళనకు గురవుతున్నారు. ఎక్కువగా ఉడికించిన చికెన్ తింటే వైరస్ ఉండదని అధికారులు చెబుతున్నా వైరస్ వ్యాపిస్తోందని సోషల్ మీడియాలో ఎక్కువ వైరల్ కావడంతో ప్రజలెవరూ ముందుకు రావడం లేదు. మరోవైపు చికెన్ అమ్మకాలు పడిపోయినా రేటు మాత్రం తగ్గడం లేదు. ఉమ్మడి జిల్లాలో ప్రతి చికెన్ సెంటర్‌లో సగానికిపై విక్రయాలు తగ్గిపోయాయి. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ నడుస్తోంది. ప్రస్తుతం మంచి రోజులు కావడంతో రెండునెలలపాటు శుభకార్యాలు అధికంగా ఉన్నాయి. శుభకార్యాల్లో

(మిగతా 2వ పేజీలో)



## ఇంకెన్ని పిటిషన్లు వేస్తారు?

**ప్రార్థనా స్థలాల అంశంపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు**

ఢిల్లీ : ప్రార్థన స్థలాలకు సంబంధించిన అంశంలో కొత్త పిటిషన్లు దాఖలు చేయడంపై సుప్రీంకోర్టు అసంతృప్తిని వ్యక్తం చేసింది. సోమవారం ప్రార్థనా స్థలాల చట్టం 1991 కింద దాఖలైన పిటిషన్లపై విచారణ చేపట్టే సమయంలో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం అసంతృప్తిని వ్యక్తం చేసింది. ఇలాంటి పిటిషన్లకు ఒక ముగింపు ఉండాలి' అని వ్యాఖ్యానించారు. ఇదే అంశంపై దాఖలైన కొత్త పిటిషన్లను విచారణ చేపట్టదని స్పష్టం చేశారు.అయితే అదనపు అంశాలను జతచేస్తూ కొత్తగా పిటిషన్ దాఖలు చేయడం అనుమతించింది. కానీ ఇప్పటివరకు దాఖలు చేసిన కొత్త పిటిషన్లపై ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. కాంగ్రెస్, మజ్లిస్‌తో పాటు ఇతర రాజకీయ పార్టీలు 1991 ప్రార్థనా స్థలాల చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. పిటిషన్ల తరుపున సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్ తన వాదనల్ని వినిపిస్తున్నారు.ఇక విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో కొత్త పిటిషన్లు దాఖలు చేయడానికి అనుమతించామని, కానీ ఇలాంటి వ్యాజ్యాలకు ఒక పరిమితి ఉండాలని గుర్తు చేసింది. ప్రార్థన స్థలాలకు సంబంధించిన కొత్త పిటిషన్లు దాఖలు చేస్తే.. అందులో కొత్త అంశాలను జోడించాలని, అలా అయితేనే వాటిని విచారణ చేపడతామని స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ మొదటి వారానికి వాయిదా వేసింది.

# మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదిన వేడుకలు





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 17 : తెలంగాణ రాష్ట్ర ఉద్యమ రథసారథి, ప్రత్యేక తెలంగాణ రూపు శిల్పి బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 71వ పుట్టినరోజు సందర్భంగా చౌటుప్పల్ మండల కేంద్రంలోని పైలాన్ పార్క్ లో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.. అనంతరం చౌటుప్పల ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. తనంతరం మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కారణజన్ముడు మన ప్రియతమ నాయకుడు మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారికి 71 వ జన్మదిన శుభాకాంక్షలు.ఆరోగ్యంగా నిండు నూరేళ్లు జీవించాలని మండల బిఆర్ ఎస్ పార్టీ పక్షాన కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు కురుమ,మెట్టు మహేశ్వర్ రెడ్డి,ఢిల్లీ మాధవరెడ్డి,అల్మాస్ పేట కృష్ణ,సుర్కంటి రామిరెడ్డి,తూర్పునూరి వెంకటేష్ గౌడ్,తాడూరి పరమేష్,సుర్విమల్లేష్, చేవగోని మహేష్ గౌడ్,ఆరుట్ల లింగస్వామి,దొడ్డి శ్రీశైలం, గంగాదేవి రమేష్,బాబు,శివ, తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి దివ్యశ్రీ పుట్టినరోజు వేడుకలు అన్నదానం

మిర్యాలగూడ , ఫిబ్రవరి 17:-( వార్త మిర్రర్) అంతర్జాతీయ చెస్ క్రీడాకారిని మా శెట్టి దివ్యశ్రీ పుట్టినరోజు వేడుకలు సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని డైమండ్ బేకరీ స్వీట్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్టిక్ సెక్రెటరీ మాశెట్టి శ్రీనివాస్ డైమండ్, లయన్స్ క్లబ్ మిర్యాలగూడ వనిత డైమండ్ అధ్యక్షులు గీతా మాశెట్టి, సెక్రెటరీ సేవిత ఉప్పల శ్రీనివాస్, కోశాధికారి సుజాత, వాసవి క్లబ్ డైమండ్ అధ్యక్షులు దిలీప్, జెడ్సి గట్టు వెంకటేశ్వర్లు ఆర్సి సత్యనారాయణ మాజీ ఆర్సి సామా శ్రీనివాస్, ధర్మ తేజ అఖిల జయశ్రీ, ప్రమీల పాల్గొన్నారు. సుమారు 250 మందికి అన్న ప్రసాదం అందజేశారు.





## బ్రహ్మర్షి పగిడిమర్రి శ్రీనివాస శర్మ-పద్మావతి దంపతులకు సిల్వర్ జూబ్లీ 25 వ పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన వార్తమిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్ గణేష్ సాగర్-ఏలే భాస్కర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : వనస్థలిపురం బ్యాంక్ కాలనీలో బ్రహ్మర్షి పగిడిమర్రి శ్రీనివాస శర్మ-పద్మావతి దంపతులను తన నివాసంలో కలిసి. శాలువాతో సత్కరించి. సిల్వర్ జూబ్లీ, 25 వ పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన. వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్ గొల్లూరి గణేష్ సాగర్, ఏలే భాస్కర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీళ్ల లింగస్వామి గౌడ్,అక్కన్నపల్లి వీరయ్య, ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ నిత్యం ప్రజల కోసం వారి క్షేమం కోసం ఎన్నో యజ్ఞలు, హెూమాలు, వ్రతాలు నిర్వహిస్తూ.! బ్రాహ్మణ సంక్షేమం కోసం జాతీయ స్థాయి లో రాష్ట్ర స్థాయిలో బ్రాహ్మణుల సంఘటితంకై కృషి చేస్తూ.!ఇటు గ్రామంలో మహానగరంలో శుభకార్యాలలో పాల్గొని. నిత్యం ప్రజా క్షేమం కై పాటుపడుతున్న బ్రహ్మర్షి పగిడిమర్రి శ్రీనివాస శర్మ-పద్మావతి దంపతులు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామని తెలిపారు.



## వాడపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ముగిసిన వేలం పాటలు : రూ.2.44 లక్షల ఆదాయం

మిర్యాలగూడ ,ఫిబ్రవరి 17:- (వార్త మిర్రర్) : వాడపల్లి సంఘమ క్షేత్రంలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో వివిధ విక్రయాలకు సోమవారం వేలంపాటలు నిర్వహించారు. డివిజన్ దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో సంవత్సరం కాలపరిమితికి గాను నిర్వహించిన వేలం పాటలో కొబ్బరికాయలు అమ్ముకునేందుకు 1.31 లక్షలతో చిట్టిపోలు సురేష్ బాబు, లడ్డు పులిహోర విక్రయాలకు గాను 83 వేలకు బొడ్డు ఆంజనేయులు, వాహనాల పార్కింగ్ ఫీజు వసూలు కోసం 30 వేలకు బసంత్ సాహు లు పాటలు దక్కించుకున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 18 వరకు హక్కుదారులు కొనసాగనున్నట్లు దేవాలయ కార్యనిర్వహణ అధికారి బి. జ్యోతి, ఆలయ కమిటీ చైర్మన్ పొదిల శ్రీనివాస్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్లు పూజారులు భక్తులు పాల్గొన్నారు.



## కెసిఆర్ ఫ్లెక్స్‌లను చించొచ్చు కానీ ప్రజల గుండెల్లో నుంచి తొలగించలేరు

### మొక్కలు నాటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( ధనుంజయ్ నేత ) ..ఫిబ్రవరి :17 : మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చందనం చెరువు సమీపంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా మొక్కలు నాటి మాజీ ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఆ భగవంతుడు నిండు నూరేళ్లు ప్రసాదించాలని మళ్లీ రాజ్యాధికారం లోకి రావాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు 14 సంవత్సరాలు ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు తెలంగాణ రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి 10 సంవత్సరాలు సుదీర్ఘ పరిపాలన ప్రజలకు అందించి తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలను ఒకతాటిపై తీసుకొచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ది ఎవరు అవునన్నా కాదన్నా ఇది అక్షర సత్యం అని తెలిపారు ఇప్పుడున్న ప్రభుత్వం కెసిఆర్ ఫోటో చూస్తేనే ప్రభుత్వానికి భయమేస్తుంది అందుకే కేసిఆర్ జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చించి వేస్తున్నారు కానీ ఫ్లెక్సీలను చించి వేయవచ్చు కానీ ప్రజల గుండెల్లో నుంచి తొలగించలేరు అది గుర్తుపెట్టుకోవాలి అని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, సిద్దాల లావణ్య, దిండు భూపేష్ గౌడ్, దీప్లాల్ చౌహాన్, అర్కల భూపాల్ రెడ్డి, శీను నాయక్, విజయలక్ష్మి రామిడి రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## కుంగ్ ఫు, కరాటే ఛాంపియన్షిప్‌లో పతకాలు సాధించిన రాయికల్ విద్యార్థులు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 17 : తేదీ 16 / 02/25 రోజు సిరిసిల్ల పట్టణంలో స్పార్క్ కుంగ్ ఫు అకాడమీ అఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో 1స్టు స్టేట్ లెవల్ ఆల్ స్టైల్స్ కుంగ్ ఫు & కరాటే ఛాంపియన్షిప్ లో స్పారింగ్ విభాగంలో లో జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన పడకంటి జాహ్నవి, కుంబోజి దినేష్, యశోద, సాహిత్య, కండ్లపెల్లి శశాంక్, కండ్లపెల్లి సుశాంత్ గోల్డ్ మెడల్, దేవా లాస్య ప్రియా సిల్వర్ మెడల్ సాధించారు. కటాస్ విభాగంలో స్థంభం నిత్య గోల్డ్, కనుక వికాంచి సిల్వర్ మెడల్ సాధించారు. మాస్టర్ కనుక ప్రభాకర్, ప్రవీణ్ కుమార్ (బ్లాక్ బెల్ట్ 5వ డిగ్రీ), మరియు పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 17 : స్నేహితులు కేవలం సుఖాల్లోనే కాదు కష్టాల్లో కూడా తోడుంటామని నిరూపించారు.జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన మైస ప్రశాంత్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగ అతని తో చదువుకున్న పదవ తరగతి బ్యాచ్ తమ వంతు సహాయంగా మృతునికి కుటుంబానికి 20,000/- రూపాయలు ఆర్థిక సహాయం చేసే ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎనుగంటి రాజు, ఆర్మూరు రవి, మట్టిమల్ల శ్రీనివాస్, తిరుమల నరేష్, రాజశేఖర్, కంటే నవీన్, వేములవాడ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బీసీ జర్నలిస్టు ఫోరం అడ హాక్ కమిటీ ఎన్నిక...
# ప్రధాన కార్యదర్శిగా బద్దుల శ్రీధర్ యాదవ్



హైదరాబాద్ - వార్త మిర్రర్ : బీసీ సమాజాన్ని ఏకతాటిపైకి తెచ్చేందుకు జర్నలిస్టులుగా మా వంతు కృషి చేయాలనే ఉద్దేశంతో, నూతనంగా బీసీ జర్నలిస్టు ఫోరం ఏర్పాటు చేయడం జరిగింది. సమాజంలోని బీసీ వర్గాలనే కాకుండా, బీసీ జర్నలిస్టులను కూడా ఏకతాటి పైకి తీసుకురావడమే మా ప్రధాన ఉద్దేశం. దేశానికి స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు దాటినప్పటికీ, ఇప్పటికీ సమాజంలో వివక్ష, ఆర్థిక అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రధానంగా బీసీ కులాలు సామాజిక వివక్షకు గురవుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో బిసి ఉద్యమాన్ని మరింత బలంగా నిర్మించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉంది. దానికోసం బీసీ జర్నలిస్టులుగా ప్రతి ఒక్కరు ఎవరి పాత్రను వారు పోషించాలి. బీసీ జర్నలిస్టులందరినీ ఏకతాటిపైకి తీసుకురావాలన్న ఉద్దేశంతో బీసీ జర్నలిస్టు ఫోరం అడ హాక్ కమిటీని తాత్కాలికంగా ఏర్పాటు చేస్తున్నాం. గౌరవ సలహాదారులుగా అంబటి సురేందర్ రాజు, కే వేణుగోపాల్, ఇంద్రవెల్లి రమేష్, కైలాష్ లతోపాటు, అధ్యక్షులుగా నీలం వెంకన్న, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా గోరా శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా ఇంద్రసేన్, ప్రధాన కార్యదర్శిగా బత్తుల శ్రీధర్ యాదవ్, సంయుక్త కార్యదర్శిగా మహేశిని లక్ష్మయ్య లను ఎన్నుకోవడం జరిగింది.




## పూరే రాములు స్మారకార్థం నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్ లో విజేతగా నిలిచిన పుల్లెంల క్రికెట్ టీం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : చింతపల్లి మండల కేంద్రంలో పూరె రాములు స్మారకార్థం నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో మొదటి మ్యాచ్ పుల్లెంల, కొండ మల్లెపల్లి జట్ల మధ్య జరిగిన హెూరాహెూరీ పోటీలో మొగుదాల నరేష్ సారథ్యం లోని పుల్లెంల జట్టు విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా భూతరాజు లింగస్వామి నిలవడం జరిగింది. జట్టుకు ప్రోత్సాహం, ఆర్థిక సహాయం అందిస్తున్న ముక్కాముల వెంకన్న యాదవ్ , పాలకూరి మల్లికార్జున్, బొడ్డు శ్రీనివాస్, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, బొడ్డు సైదులు గౌడ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా జట్టుకు సహకరించిన వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని యువతలో క్రీడా స్ఫూర్తి నింపడానికి ముందుంటామని తెలిపారు. యువత భవిష్యత్ కు స్ఫూర్తి గా నిలుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## దాచారం గ్రామంలో సంక్షేమ పథకాల సారథి కెసిఆర్ ఘనంగా జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ మోత్కూర్ ఫిబ్రవరి 17 : మోత్కూర్ మండలం దాచారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ రథసారథి, ప్రత్యేక తెలంగాణ రూపు శిల్పి బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు డెభైవ పుట్టినరోజు సందర్భంగా బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కారణజన్ముడు మన ప్రియతమ నాయకుడు మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారికి 70 వ జన్మదిన శుభాకాంక్షలు. ఆరోగ్యంగా నిండు నూరేళ్లు జీవించాలని గ్రామ బిఆర్ ఎస్ పార్టీ పక్షాన కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అండెం రజిత రాజిరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు కడమంచి వస్తాద్ శ్రీరాముల నరేష్ సమ్మట చంద్రయ్య సాదుల నరసయ్య జినుకల యాదయ్య గుండు రమేష్ దొంతరపైన రాజు సూరారం సైదులు సూరారం రాజు బుంగ వెంకట్ నోముల మల్లేష్ ఇటబోయిన రవి ననుబోతు నరేందర్ భీమనబోయిన మల్లయ్య సజ్జనపు సుధాకర్ మర్రి శివ కొర్న యాదగిరి గంగమల్లు యాదయ్య ఎల్లయ్య నవీన్ అశోక్ అంతటి నరేందర్ ప్రవీణ్ నరసయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రాయికల్ మండలంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 17 : జగిత్యాల జిల్లా రాయికల్ మండల మరియు పట్టణ బి.ఆర్.యస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రదాత, తొలి ముఖ్యమంత్రి , బి.ఆర్.యస్ పార్టీ అధినేత గౌ॥ శ్రీ. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కెసిఆర్) జన్మదిన వేడుకలు రాయికల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక హనుమన్ దేవాలయంలో పూజలు నిర్వహించి గాంధీ చౌక్ వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం, తర్వాత సివిల్ హాస్పిటల్ వెళ్లి రోగులకు పండ్లు మరియు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. మండలం లోని ఇటిక్యాల, అల్లీపూర్, కిష్టంపేట, సింగారావు పేట మిగతా గ్రామాలలో కేసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుంభమేళా యాత్ర లో భాగంగా కాశీ విశ్వనాథ క్షేత్రమైన కాశీలో ఘనంగా కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు తెలంగాణ వాసులు ఘనంగా జరుపుకోవడం జరిగినది. యాదవ నేని రాజలింగం అల్లిపూర్ సింగల్ విండో చైర్మన్, రాయికల్ పట్టణానికి చెందిన ఇంద్రాల లక్ష్మణ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాయికల్ ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగినది. యాత్రికులకు స్వీట్లు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసిన మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్-రాగిడి

### పిట్టల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వేడుకలు



కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి 17:తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేకర్ రావు (కెసిఆర్) పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,తెలంగాణ ఉద్యమకారుడు పిట్టల నరేష్ ముదిరాజ్ అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలసి కేసీఆర్ బర్త్ డే సందర్భంగా చిల్కానగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన వేడుక లో ముఖ్య అతిధులుగా బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని స్థానిక పార్టీ నాయకులతో కలసి కేక్ కట్ చేసి కెసిఆర్ కు శుభాకాంక్షలు తెలియ చేశారు.చౌరస్తాలో మొక్కలు నాటి నిరుపేదలకు పండ్ల పంచిపెట్టారు.ఈ కార్యక్రమమం లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నెర్థం భాస్కర్ గౌడ్,చిల్కానగర్ డివిజన్ సీనియర్ నాయకులు జల్లి మోహన్,పల్లె నర్సింగ్ రావు,గుడి మధుసూదన్ రెడ్డి,ఈరెల్లి రవీందర్ రెడ్డి,కొంపల్లి రవీందర్, ముదిరాజ్,విబి నర్సింహా,మాస శేఖర్,అకిటి బల్ రెడ్డి,ఎడ్ల పరమేష్,కొంపల్లి రాజ్ కుమార్,మాటేటి కైలాసం,సకినాల ప్రసాద్,నేత శనిగరం తిరుమలేష్,నిమ్మనగోటి యాదగిరి, పోచయ్య,కొండ్ర రాములు,దాసరి సిద్దయ్య,సదానంద్ చారి, బలరాం,అంజనేయులు,మాయ ప్రవీణ్,కల్వల సంతోష్ ముదిరాజ్ ఉపేందర్ మేకల జీవన్ కిరణ్ కోలాని సంతోష్ రెడ్డి,సీత,రాజు యాదవ్,సతీష్,బొబ్బాల నవీన్ రెడ్డి,పొట్ట వినోద్,పొట్టోలు రాజు,యాసరేని నరేష్,కట్ట వీరారెడ్డి,శ్యామ్, నబీ,కల్వల సురేష్ ముదిరాజ్ ఉద్యమకారులు,యువజన నాయకులు,ప్యాసింజర్ ఆటో యూనియన్ కార్యవర్గం నాయకులు తదితరులు పాలొన్నారు.



## కీ.శే మానుపాటి యాదగిరి

## కుటుంబానికి నిత్యవసర వస్తువులను అందించిన

### బిఆర్ఎస్ మండల నాయకులు బొడ్డుపల్లి చిరంజీవి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

చండూరు మండలం పుల్లెంల గ్రామంలో ఇటీవల కుటుంబ కలహాలతో మనస్థాపనికి గురై ఆత్మహత్య చేసుకున్నటువంటి కీ"శే" మానుపాటి యాదగిరి గారి కుటుంబానికి 5000/- ఆర్థిక సహాయం చేసినటువంటి భారత రాష్ట్ర సమితి మండల నాయకులు బొడ్డుపల్లి చిరంజీవి, మా మిత్రుడి కుటుంబానికి ఎల్లవేళలా అన్ని విధాలుగా సహాయ సహకారాలు నా తరుపున ఉంటాయని ఇంటి పెద్ద దిక్కుని కోల్పోయి శోకసంద్రములో మునిగి ఉన్న కుటుంబానికి భరోసా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమములో భారత రాష్ట్ర సమితి యువజన నాయకులు పోలె లోకేష్, బదుల లక్ష్మయ్య ,గంట సాయి సాగర్, ఇరిగి హారికాంత్, బద్దల వెంకన్న, సతీష్ ,మహేష్, బిక్షం వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర కుమ్మరి కులాల

## సంఘం ఉపాధ్యక్షుడు ఏలు కొండ రామ్ కోటి



ఎల్బీనగర్, 17 ఫిబ్రవరి: తెలంగాణ రాష్ట్ర కుమ్మరి కులాల సంఘం ఉపాధ్యక్షుడుగా ఏడుకొండ రామ్ కోటి నియమితులయ్యారు. 2019 నుండి ఈ యొక్క సంఘంలో రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పనిచేశానని, కుమ్మర సంఘం కోసం నిరంతరం కృషి చేశానని రాంకోటి చెప్పారు. అనేక బీసీ సంఘాల సమావేశంలో నా వంతుగా చేశానని, కాబట్టి నన్ను గుర్తించి సంఘంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ప్రకటించారని చెప్పారు. ఈ యొక్క పదవిని కూడా సంఘం కోసం ఉపయోగపడే విధంగా కృషి చేస్తానని, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నియమించినందుకు రాష్ట్ర వయస్థాపక అధ్యక్షులు ఆకారపు మోహన్, అధ్యక్షులు లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదగిరి కి కృతజ్ఞతలు తెలిపారు.

### మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన పాపిశెట్టి రాము



అమంగల్ ప్రతినిధి శివ వార్త మిర్రర్ :

రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ కి చెందిన మంగలి యాదయ్య అనారోగ్యంతో చనిపోవడం జరిగింది విషయం తెలుసుకున్న పాపిశెట్టి రాము వారి కుటుంబాన్ని పరామర్శించి తనవంతుగా ఆర్థిక సాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు



## టి- పిసిసి ప్రచార కమిటీ చైర్మన్

## మధు యాష్కీ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన

### తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్

నాగోల్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ ఛైర్మన్ మధు యాష్కి గౌడ్ ను వివాహాది శుభకార్యాలలో మర్యాదపూర్వకంగా కలిసిన, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని గౌడ కార్మికుల సమస్యల పైన, రాబోయే స్థానిక ఎన్నికల్లో గౌడ్స్ ప్రజాప్రతినిధులుగా ఎన్నిక విషయంలో వారితో మాట్లాడడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూదగాని హరి శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో ప్రజలు కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారు

### మల్కాజ్ గిరి చౌరస్తాలో జేపీసీ వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ మల్కాజ్ గిరి :తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు తిరిగి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పాలన ను కోరుకుంటున్నారని మల్కాజ్ గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఉద్యమకారుడు జేఏసీ వెంకన్న ఆధ్వర్యంలో మల్కాజ్గిరి చౌరస్తాలో పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణుల మధ్యలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ ప్రజల కలలను సహకారం చేసిన ఘనత కెసిఆర్ ది అని గుర్తు చేశారు. తమ ప్రభుత్వ పాలనలో అర్హులైన పేద ప్రజలందరిని సంక్షేమ పథకాల ద్వారా ఆదుకున్నామని తెలిపారు. అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన ఏడాది పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. తెలంగాణ ప్రజలు తిరిగి కెసిఆర్ పాలన ను ముక్తకంఠంతో కోరుకుంటున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బి ఆర్ఎస్ గెలుపు ఎవరు ఆపలేరని ది మా వ్యక్తం చేశారు. అనంతరం మల్కాజ్గిరి ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పళ్ళను పనులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో



కార్పొరేటర్లు మేకల సునీత యాదవ్, ఏ కే మురుగేష, నీరుగొండ జగదీష్ గౌడ్, నంది కంటి శ్రీధర్, జీకే హనుమంతరావు, బద్దం పరశురాం రెడ్డి, అమీనుద్దీన్, మేకల రాము యాదవ్, రావుల అంజయ్య, కాటము రాజు, వీరేశం యాదవ్, టి ఎన్ కృష్ణ గౌడ్, మురళీధర్, శేఖర్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్,ఖలీల్, సైదులు, బాబురావు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా

భువనగిరి, ఫిబ్రవరి 17(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్):రిజర్వేషన్ల పేరుతో స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయవద్దని వెంటనే రిజర్వేషన్ల సమస్యను పరిష్కరించి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో సిపిఎం భువనగిరి మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు జరపక, పాలకవర్గం లేక గ్రామాలలో సమస్యలు పెద్ద ఎత్తున పేరుకుపోయాయని వాటిని పట్టించుకుని తీర్చే నాధుడే లేదని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికే గ్రామాలలో డ్రైనేజీ, వీధిలైట్లు, రోడ్లు, ఇతర మౌలిక సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రజలు తమకు ఎదురవుతున్న సమస్యలు చెప్పుకుందామంటే ఇంచార్జ్ అధికారులు కూడా అందుబాటులో దొరికే పరిస్థితి లేదని అన్నారు. రానున్న వేసవికాలంలో నీటి ఎద్దడి ప్రజలు ఎదుర్కునే పరిస్థితి ఉన్నదని ఆ సమస్యను ఎలా తీర్చగలరని ప్రభుత్వాన్ని నర్సింహ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలో రుణమాఫీ, రైతుబంధు పథకాలను పాక్షికంగా అమలు చేశారని అన్నారు. భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12వేల రూపాయలు ఇస్తానన్న ప్రభుత్వం జాబ్ కార్డు లింక్ పెట్టి ఆ పథకాన్ని కూడా అమలు చేయకుండా చూస్తున్నారని విమర్శించారు. గత పాలకులు ప్రతి దళిత కుటుంబానికి 10 లక్షలు ఇస్తానని చెప్పి కొందరికి ఇచ్చి చేతులు దులుపుకుంటే ఈ ప్రభుత్వము 12 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి నేటికీ ఆ మాట కనీసం మాట్లాడటం లేదని అన్నారు. ఇంకా




గ్రామాలలో ఇండ్లు, ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, రేషన్ కార్డులు లాంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం ఆయా గ్రామాల్లో ఇండ్లు లేని పేదలందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలన్నింటినీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రెండు నెలలపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో పేరుకుపోయిన స్థానిక సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని ఈ ఉద్యమాలలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని నర్సింహ కోరారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు సిలివేరి ఎల్లయ్య, మధ్యపురం బాల్ నరసింహ, కళ్లెం లక్ష్మీనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## తాజ్ పూర్ గ్రామంలో ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

### ఇంటింటికి జ్యూట్ బ్యాగులు పండ్లు పంపిణీ చేసిన- డా, ర్యాకాల శ్రీనివాస్-సంతోష దంపతులు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త,డాక్టర్ ర్యాకల శ్రీనివాస్-సంతోష ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, కెసిఆర్ జన్మదినం సందర్భంగా తాజ్ పూర్ గ్రామంలోని ప్రతి ఇంటింటికి జ్యూట్ బ్యాగులను, పండ్లను పంపిణీ చేశారు. అనంతరం కెసిఆర్ జన్మదిన పురస్కరించుకొని గ్రామ కూడలిలో కేక్ కట్ చేసి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూహరిత ప్రేమికుడు, రైతు బాంధవుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్



పుట్టినరోజు సందర్భంగా గ్రీన్ ఇండియా చాలెంజ్ వ్యవస్థాపకులు. జోగిని పల్లి సంతోష్ కుమార్ పిలుపుమేరకు వృక్షార్చనలో భాగంగా నేడు తాజ్ పూర్ గ్రామంలో ప్లాస్టిక్ ను నిర్మూలిద్దాం.! పర్యావరణాన్ని కాపాడుదాం.! నినాదంతో మా గ్రామంలోని ప్రతి ఇంటికి జ్యూట్ బ్యాగులను వాటితో పాటు పండ్లను కూడా అందించామని తెలిపారు. మాజీ ఉపసర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో కూరగాయలకు వెళ్లాలన్న ఇతర మార్కెట్ కు వెళ్లాలన్న ఏది కొనాలన్నా ప్లాస్టిక్ సంచులు వాడకాన్ని తగ్గియాలని ఉద్దేశంతో ప్లాస్టిక్ లో ఎంత ప్రమాదం ఉందో ప్రజలకు తెలియజేస్తూ. ప్లాస్టిక్ ను నిర్మూలిద్దాం.! పర్యావరణాన్ని కాపాడుదామని నినాదంతో ప్రతి ఇంటికి జ్యూట్ బ్యాగులను అందజేసి పర్యావరణం పై అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజ్ పూర్ గ్రామ ప్రజలు. జ్యూట్ బ్యాగులను అందుకొని కేసీఆర్ జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్నారు



## బియన్ రెడ్డి నగర్ డివిజన్ లో డివిజన్ అధ్యక్షుడు కటిక రెడ్డి అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

### వైదేహి నగర్ పార్కులో మొక్కలు నాటిన కటిక రెడ్డి అరవింద్ రెడ్డి

ఎల్బీనగర్,17 ఫిబ్రవరి :

కెసిఆర్ జన్మదినోత్సవ వేడుకలు బి ఏన్ రెడ్డి నగర్ డివిజన్ లో ఘనంగా జరిగాయి. బి ఏన్ రెడ్డి నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో వైదేహినగర్ నార్త్ పార్క్ లో చెట్లు నాటారు. అనంతరం స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో వి ఆర్ ఎస్ నాయకులు అనిల్ చౌదరీ, ముద్దగౌని సుమన్ గౌడ్, సామ బుచ్చి రెడ్డి, గడ్డం మల్లేష్ గౌడ్, ముద్దగౌని సతీష్ గౌడ్, గంగం శివశంకర్, నక్క వెంకట్ స్వామి, మువ్వ సతీష్ చౌదరీ, గౌరీశెట్టి మనోజ్, సందడి సందీప్ రెడ్డి, దయాకర్ ముదిరాజ్, కాజా శ్రీనివాస్, యంజాల బిక్షపతి, తిరుమలేష్, నరేందర్ గౌడ్,రషీద్, మధు, కొట్టం శివ యాదవ్, కొంగర నరేష్, పారంద శ్రీకాంత్, నిర్మలా దేవి, వర్ధని , వాణి, వైదేహినగర్ నార్త్ అధ్యక్షులు పోగుల రాంబాబు, ఎస్ కే డి నగర్ గౌరవ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, గాంధీనగర్ అధ్యక్షులు మల్లా రెడ్డి, వెంకటేశ్వరా కాలనీ అధ్యక్షులు కృష్ణ, వివేకానంద నగర్ కాలనీ అధ్యక్షులు వెంకటా చలం, మారుతినగర్ సెక్రటరీ వెంకట్ రెడ్డి, గాయత్రి నగర్ ఫేస్ 2 అధ్యక్షులు రాజు గౌడ్, పాపిరెడ్డి కాలనీ అధ్యక్షులు శ్రీశైలం, గౌతమినగర్ సెక్రటరీ బోళ్ల శ్రీకాంత్, సౌభాగ్య నగర్ అధ్యక్షులు రామాంజనేయులు, సాగర్ కాంప్లెక్స్ మాజీ అధ్యక్షులు శంకర్ రావు మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ

## ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

మాదాపూర్ వార్త మిర్రర్

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మాదాపూర్ డివిజన్. పరిధిలోని పలు ప్రాంతాల్లో స్థానిక బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని అన్నాను. ముఖ్యమంత్రిగా కెసిఆర్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి, ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. కెసిఆర్ లాంటి ముఖ్యమంత్రి రాష్ట్రానికి ఎంతో ముఖ్యమని మాదాపూర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అనంతరం నాయకులు కార్యకర్తలకు తో కలిసి కేకును కట్ చేసి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బిక్షపతి ముదిరాజ్, నారాయణరెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, వసంత్, నవీన్, సయ్యద్ బాబుమియా, రమేష్ రెడ్డి, నరసింగ రావు, గౌస్, ఇమ్రాన్, ఆర్విన్, బాలరాజ్ తదితరులు ఉన్నారు.



## శంషాబాద్ లో జరిగిన స్కేటింగ్ టోర్నమెంట్ లో ఛాంపియన్షిప్ గా ఎన్నికైన

### మాస్టర్ మచ్చేందర్ ముదిరాజ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)శంషాబాద్ లో జరిగిన( సిఎమ్ఎస్) స్కాటింగ్ టోర్నమెంట్స్ అకాడమీ చాపినంషిప్ కైవసం తో పాటు బెస్ట్ కోచ్ గా అవార్డు అందుకున్న భువనగిరి పట్టణ కేంద్రానికి చెందిన మాస్టర్ మచ్చేందర్ ముదిరాజ్. శంషాబాద్ లో జరిగిన స్కేటింగ్ క్రీడలు ఆహ్లాదకరమైన వాతావరణం లో ప్రజలు స్కేటింగ్ ను చూసి కాలక్షేపం చేశారు. రోలర్ స్కేటర్లు. ఆర్టికల్ స్కేటింగ్ వడ్డీ తీవ్రమైన క్రీడల్లో కూడా పోటీపడతారు రాకుల నుండి దూకి గాలిలో విన్యాసాలు చేస్తూ క్రీడల్లో ఘనంగా నిర్వహించారు. స్కేటింగ్ అకాడమీ ఛాంపియన్షిప్ గా. బెస్ట్ కోచ్ గా అవార్డు తీసుకున్న మాస్టర్ మచ్చేందర్ ముదిరాజు ను పలువురు ప్రముఖులు అభినందించారు



## శ్రీ రమణ కాలనీ వాసుల డ్రైనేజీ సమస్య పరిష్కారం చేసిన కార్పోరేటర్ సుజాత నాయక్

ఎల్బీనగర్,17 ఫిబ్రవరి : హస్తినాపురం డివిజన్ పరిధిలోని శ్రీ రమణ కాలనీ ఫేస్ 1, రోడ్ నెంబర్ 3 లో గత కొంత కాలంగా డ్రైనేజ్ సమస్య తో ఇబ్బంది పడుతున్న కాలనీ వాసులకు ఉపశమనం కలిగిస్తూ సోమవారం హస్తినాపురం కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ సుమారు పది లక్షల 50 వేల హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్ వారి నిధులతో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తొందరలోనే శ్రీ రమణ కాలనీ ఫేస్ 1 కూ ఓపెన్ జిమ్ మంజూరు చేస్తున్నట్లు తర్వాత ఎక్కడైతే సీసీ రోడ్ అవసరం ఉందో వాటికి నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన యువకుని కుటుంబానికి ఆర్థిక చేయూత



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 17

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన గుర్రం గంగారాం ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందారు. సోమవారం రోజున గంగారాం కుటుంబ సభ్యులకు గ్రామ యువకులు, పవర్ హాండ్స్ యూత్, ప్రవాసీలు, కులస్తులు కలిసి వారికి తోచిన విధంగా ఆర్థిక సాయం చేశారు. అందరు కలిసి చేసిన ఆర్థిక సాయం మొత్తం రూ.30,000/- ముప్పది వేల రూపాయలు మృతుని కుటుంబానికి నాయకులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆడెపు సురేష్, పాత్రికేయులు తిరుమల శంకర్, మారంపెల్లి రవి తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ జన్మదినం సందర్భంగా కోనాపూర్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్మించిన ఇంటికి గృహప్రవేశం :

**కారణజన్ముడు కేసీఆర్ జన్మదినం రోజున ఉప్పల వెంకటేష్ నిర్మించిన ఇంటిని నిరుపేదలకు అందించడం గొప్ప వరం -**

ఆమనగల్ ప్రతినిధి శివ వార్త మిర్రర్ :

మాజీ శాసనసభ సభ్యులు గువ్వల బాలరాజు కల్వకుర్తి నియోజకవర్గంలో ఉప్పల వెంకటేశ్ చేస్తున్న సేవలను. వెలకట్టలేనివి – మాజీ శాసనసభ సభ్యులు జైపాల్ యాదవ్ భగవంతుడు నాకు, మా కుటుంబానికి కల్వకుర్తి నియోజకవర్గం లోని పేద ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కలిగించడాని గొప్పగా భావిస్తున్న – ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు ఈరోజు తెలంగాణ ఉద్యమ నేత, బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ముఖ్య మంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండలంలోని కోనాపూర్ గ్రామంలోని బొడ్డుపల్లి జంగమ్మ అనే నిరుపేద కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో నిర్మించిన ఇంటిని కెసిఆర్ జన్మదినం సందర్భంగా గృహప్రవేశం చేయించి గువ్వల బాలరాజు మరియు జైపాల్ యాదవ్ చేతుల మీదుగా గృహప్రవేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## మార్చాలలో అంగరంగ వైభవంగాశ్రీ సీతారామ లక్ష్మణుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**- పూజల్లో పాల్గొన్న మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి**

**- బీజేపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి**



కల్వకుర్తి ఫిబ్రవరి 17 వార్త మిర్రర్ ప్రతినిధి:– శ్రీ రామ రామ రామేతి రమే రామే మనోహారే సహస్ర నామతతుల్యం రామనామే వరానే.. అంటూ మార్చలలో గత మూడు రోజులుగా శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయ ధ్వజ స్తంభ ప్రతిష్ట మహోత్సవం గత మూడు రోజులుగా కన్నుల పండువగా జరిగింది. పచ్చని పందిర్లు, శోభాయమానమైన విద్యుత్ దీపాలతో దేదీపామానంగా సీరామాంజనేయ స్వామి దేవాలయం విరాజిల్లుతోంది. సీతారామాచంద్రస్వామి నామ: స్మరణతో మార్చాల పురవీధులు మారుమోగిపోతున్నాయి.గత మూడు రోజులుగా స్వామి వారికి విఘ్నేశ్వరపూజ, స్వస్తీవాచనము, అఖండదీపాకాధన తో పాటు క్షేత్ర పాలక,పూజ కార్యక్రమాలతో పాటు ప్రదక్షణలు,ప్రాతః కాల మండవ పూజలు,ప్రతిష్ట విగ్రహాములకు దేవతల హెరీమము,నివేదన నీరాజనం తీర్థ ప్రసద వియోగం కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి.శ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్ర మాలు జరిగాయి. ఈ పూజత్సోవాల్లో మార్చాలా గ్రామంతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులైయ్యారు.స్వామి వారి దర్శణనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండ ఆలయ పాలకమండలి సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండ అన్ని ఏర్పాట్లను చేపట్టారు.స్వామి వారిని దర్శించుకున్న మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి శనివారం మార్లలలోని శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రస్వామి,ధ్వజ స్థంభ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్వామి వారికి కొబ్బరికాయ సమర్పించిన అ నంతరం మొక్కులు సమర్పించారు. అంతకు ముందు ఆలయం వద్దకు ఆయన డప్పు కొమ్ములు, పూర్ణా కుంభంతో అర్చకులతో పాటు ఆలయ పాలకమండలి సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మార్చాలలోని శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రస్వామి, ధ్వంజస్థంబ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న జనార్దన్ రెడ్డికి డప్పు చప్పుళ్లతో స్వాగతం పలికారు. అనంతర0 పలు ఆలయాలలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారికి మొక్కులు సమర్పించారు. అనంతరం పాలకమండలి సభ్యుల సహాకారం,గ్రామస్తుల సహాకార 0తో ఈ ఆలయాలలో ఎంతో ఆహ్లాదకరంగా ఈ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అభినందనీయమన్నారు.ఈ పూజ కార్యక్రమంలో.,.... సూర్య కృష్ణ గౌడ్, మొగిలి దుర్గాప్రసాద్, నీరుకంటి రాఘవేందర్ గౌడ్,నారెడ్ల శేఖర్ రెడ్డి, సురేందర్ గౌడ్, బోడ నరసింహ,మాయని రాజశేఖర్,శ్రీశైలం, లక్ష్మీనరసింహ, తదితరులు పాల్గొన్నారు .మార్చాలా గ్రామంలో పండుగ వాతావరణంగ్రామంలోని దేవాలయ0 శ్రీ సీతారామాంజనేయ స్వామి పునర్ విగ్రహ ప్రతిష్ట ధ్వజస్తంబ ప్రతిష్టతో పాటు ఆలయాల స్వామి వార్ల ప్రతిష్ట పెద్ద ఎత్తున జరుగుతుండడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఆడపడుచులు, పలు గ్రామాల నుండి వచ్చిన భక్తులతో సందడిగా మారింది. డప్పుచప్పులు, మైక్ల మోతతో గ్రామ వీరవీధులు మారు మోగిపోయాయి.ఆలయ కమిటీ సభ్యుల సహాకారం, గ్రామస్తుల సూచన మేరకు కలిసికట్టుగా గ్రామంలో ఈ పండుగ వాతావరణం ఏర్పడడంతో పాటు ఆలయాల వద్ద జాతర వాతా వరణం నెలకొనింది. ఏది ఏమైన ఎన్నో రోజుల కల సకారమైందని మార్చాలా గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తు న్నారు.

## మహిళా సాధికారతే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్

**– ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ ప్రతినిధులు ఆధ్వర్యంలో విజయవంతంగా మహిళా జాబ్ మేళ**

**– పెద్దఎత్తున పాల్గొన్న కల్వకుర్తి పట్టణ ప్రాంత మహిళలు**

**– త్వరలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గం అన్ని మండలాల్లో మహిళా జాబ్ మేళ ద్వారా రిక్రూట్మెంట్ డ్రైవ్స్**

**– ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



కల్వకుర్తి ఫిబ్రవరి 17 వార్త మిర్రర్ ప్రతినిధి:– కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన మహిళా జాబ్ మేళా కార్యక్రమం విజయవంతమైంది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపనీ ప్రతినిధుల బృందం జాబ్ మేళలో పాల్గొన్న కల్వకుర్తి పట్టణ ప్రాంత మహిళల నుండి అప్లికేషన్స్ స్వీకరించడం జరిగింది. త్వరలోనే నియోజకవర్గ వ్యాప్తంగా ఐక్యత ఫౌండేషన్ సహకారంతో మహిళా జాబ్ మేళలు నిర్వహించి రిక్రూయిట్మెంట్ చేపట్టనున్నారు.ఈ సందర్భంగా టాస్క్ – సి.ఓ. ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూముఖ్యంగా ఇంత మంచి అవవకాశన్ని కల్వకుర్తి నియోజకవర్గ మహిళలకు అందుబాటులోకి తెచ్చిన ప్రముఖ ఎలక్ట్రానిక్స్ వారికి ధన్యవాదాలు తెలుపుతూమహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి వారికి అన్ని ఆర్థిక భరోసాను అందించి వారు అన్ని రంగాలలో ముందుండి మహిళా సాధికారత సాధించడానికి ఎప్పుడు కూడా తన వంతు కృషి చేస్తానని ఈ జాబ్ మేళకు విచ్చేసి అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న మహిళామణులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.జాబ్ మేళాలో పాల్గొన్న మహిళామణులు మాట్లాడుతూమహిళల కోసం ఇంత గొప్ప కార్యక్రమం చేపట్టి,మహిళల ఎదుగుదలకు గొప్ప సహకారం అందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారికి ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లోనియోజ కవర్గ మహిళలు ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ప్రతినిధులు బృందంలో పాటు టాస్క్ సిబ్బంది,మరియు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ లోక్సభ నియోజకవర్గంలో ఇఎస్ఐ ఆసుపత్రిని అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేయా

### ఎంపీ ,కుందూరు రఘువీర్ రెడ్డి



మిర్యాలగూడ ఫిబ్రవరి 17:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ లోక్ సభ నియోజకవర్గంలో పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులు, ప్రైవేట్ సంస్థల్లోనీ ఉద్యోగుల కోసం అన్ని సౌకర్యాలతో ఇఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారని నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి కోరారు. పార్లమెంట్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని మిర్యాలగూడ, హుజూర్ నగర్ పట్టణాల్లో లో ఇఎస్ఐ డిస్పెన్సరీలు మాత్రమే ఉన్నాయనీ. పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు ఆసుపత్రులు లేవు. నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలో అనేక సిమెంట్, రైస్ మిల్లులు, మందుల పరిశ్రమలు, చిన్న చితక పరిశ్రమలు అనేకం ఉన్నాయి. అందులో పని చేసే కార్మికులు 2.5లక్షల మంది కార్మికులు ఉన్నారని రఘువీర్ రెడ్డి అన్నారు. గతంలో అప్పటి పార్లమెంట్ సభ్యులు ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి ఆసుపత్రి మంజూరు చేయాలని కోరగా మంజూరు చేశారని, కార్యరూపం ధరించలేదని ఆయన తెలిపారు. ప్రస్తుతమున్న డిస్పెన్సరీలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఔట్ పేషంట్స్ మాత్రమే చూస్తున్నారు. పూర్తి స్థాయిలో వైద్య సేవలు, ఇన్ పేషెంట్ల సౌకర్యం లేనందున ఆసుపత్రి ఏర్పాటు చేస్తే కార్మికులకు మేలు జరుగుతుందని ప్రజలు అంటున్నారు. నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో ఆసుపత్రి ఏర్పాటు చేస్తే హృద్రోగ, టిబి, క్యాన్సర్ తదితర దీర్ఘకాలిక రోగాలకు వైద్య సేవలు అందుబాటులోకి రావడం జరుగుతుందని కార్మికులు, ప్రజలు కోరుతున్నారు. వెంటనే ఇఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని కార్మికులు కూడ కోరుతున్నారు.

## పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసేంత వరకు ఎస్ఎఫ్ఐ పోరాటాలు

### - మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లేష్




మిర్యాలగూడ ఫిబ్రవరి 17:-( వార్త మిర్రర్) పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీ ఇంబర్స్ రెమెంట్ సాధించేవరకు సమరశీల పోరాటాలు చేయాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ డి.మల్లేష్ కోరారు. సోమవారం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ మహాసభ స్థానిక యుటిఎఫ్ భవనంలో నిర్వహించారు. సమావేశంలో మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందుకు ఎన్నికల మేనిఫెస్టోలో విద్యార్థులకు ఇస్తానన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ రాష్ట్రంలో 8,350 కోట్లు పెండింగ్లో ఉంటే పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు ఏ విధంగా ముందుకు పోతాయో రాష్ట్ర సీఎం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా మరో విద్యా సంవత్సరం ముగియడానికి వస్తున్న గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో నుండి బకాయిల ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇప్పటివరకు విడుదల చేయకుంటే భవిష్యత్తులో పరీక్షలు ముగియడానికి వస్తున్నాయి. పై చదువులకు పోవాలంటే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రాకుండా విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వడం కుదరదని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మహాసభలు ప్రారంభం అయ్యాయి. భవిష్యత్లో రాష్ట్ర మహాసభలు ఖమ్మం జిల్లాలో జరగబోతున్నాయి.ఈ మహాసభల లో దేశంలో రాష్ట్రంలో పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యావ్యత్రిక విధానాలపై సమగ్రంగా చర్చించి విద్యార్థుల హక్కుల కోసం తెలంగాణ రాష్ట్రంలో ఒక ఛాంపియన్ లాగా ఎస్ఎఫ్ఐ పోరాటం నిర్వహిస్తుందని హెచ్చరించారు . దేశంలో బిజెపి ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసం కంగనగట్టుకుందని దేశ బడ్జెట్లో విద్యారంగానికి రూ.1,28,650 కోట్లు ఏ విధంగా సరిపోతాయో దేశ ప్రధాని సమాధానం చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది. విద్యారంగంలోకి మతోన్మాద కాషాయికరణ భావజాలంను తెప్పించడం కోసం బిజెపి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. భవిష్యత్తులో దేశవ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా సమరశీల పోరాటాలు నిర్వహించడానికి విద్యార్థులందరిని ఏకం చేసి పోరాటాలను ఉధృతం చేసి విద్యార్థులు ప్రధాన హక్కుల సాధనకై ఉద్యమిస్తామన్నారు. నల్గొండ జిల్లా మహాసభలు ఫిబ్రవరి 19, 20న నిర్వహించ నున్నామన్నారు. మహాసభల్లో నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగా సమస్యలను అధ్యయనం చేసి నల్గొండ జిల్లా విద్యారంగ సమగ్ర అభివృద్ధి కోసం భవిష్యత్ కార్యాచరణ కోసం మహాసభలు వేదిక కానున్నాయన్నారు. భవిష్యత్ లో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులందరినీ కదిలించి బలమైన పోరాటాలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనునాయక్, కుర్రసైదానాయక్, మూడవత్ జగన్, నాయకులు సూర్య, క్రాంతి, న్యూమాన్, ప్రసన్న, సంపత్, వీరన్న, చంటి, నాగపుష్ప, బురాన్, అఖిల్, బన్నీ, చిన్న పాల్గొన్నారు.



## ఏఎస్ రావు నగర్ లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి 17: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను ఏఎస్ రావు నగర్ డివిజన్లో స్థానిక నాయకులు ఘనంగా నిర్వహించారు. దోపిడి పాలన చెర నుండి తెలంగాణను విముక్తి చేయించిన యోధుడు గాంధేయ మార్గంలో ఉద్యమాన్ని నడిపించిన సారదుడు నాలుగు కోట్ల మంది ఆకాంక్ష నెరవేర్చిన మన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని పలువురు నేతలకు కొనియాడారు .కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ రాధిక చౌరస్తాలో జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సంబరాల్లో స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి కేక్ కట్ చేశారు.కార్యకర్తలు,నాయకులు సంబరాలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, బేతాళ బాలరాజు,షేర్ మణమ్మ,మురళి పంతులు, కందుల లక్ష్మీనారాయణ,గుమ్మడి రాజు,యాకయ్య,రహీం,మాట్ల గిరి,పిట్టల రాజు,సకినాల రవి,ప్రమోద్ చారి,నాగపురి రాజు, రాజిరెడ్డి,సింగారపు శ్రీనివాస్ గౌడ్,సింగారపు మనమ్మ,గొల్ల పద్మ,తెలంగాణ పద్మ,యార్లగడ్డ దుర్గ,సత్తమ్మ,గడ్డం శీను, సింగారపు రాజు,ఓట్ల మొగిలయ్య,ఆనంద్ చారి,మల్లేష్, కృష్ణ,సాంబశివరెడ్డి,సదాశివ చారి,సత్యనారాయణ, సత్యనారాయణ గౌడ్,రాజు,రమేష్ చారి,ఓట్ల యాదగిరి, బడేటి చిన్నా,పాసష,రామ్ భద్రయ్య,నారా జనార్ధన్, గోవర్ధన చారి,పంతులు నరసింహ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

సంస్థాన్ నారాయణపుర్,ఫిబ్రవరి 17(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇన్చార్జి ఉప్పల వెంకటేష్ ):

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా లో ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విచ్చేసి కేక్ కట్ చేసి వృద్ధులకు ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు,అనంతరం నూతన బిఆర్ఎస్ భవనాన్ని ప్రారంభించడం జరిగింది,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు,తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ సీఎం అవుతాడని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నర్రి నరసింహ, మాజీ సర్పంచులు మైల యాదవ రెడ్డి, బిక్షపతి, పాపయ్య, పాండురంగ నాయక్, కట్టెల సురేష్,మన్నే చిత్ర సేన రెడ్డి,మాజీ ఎంపిటిసి దోటి గడ్డం పెంటయ్య,అండోజు శంకర చారి,గ్రామ శాఖ అధ్యక్షుడు చిలివేరు బిక్షం,తెలంగాణ బిక్షం,గంగాదేవి, సత్తయ్య,రాజు, లక్ష్మారెడ్డి రాచకొండ గిరి, ఎడ్ల సత్తయ్య, బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్,పగిల్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వంజరి ప్రవీణ్

కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి 17:తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన పురస్కరించుకొని మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు,సీనియర్ నాయకులు వంజరి ప్రవీణ్ కరీపే సోమవారం ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ బోన్సాయ్ మొక్కను అందజేశారు.తెలంగాణ సాధకుడు,రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించాడని,తెలంగాణ రాష్ట్ర రూపురేఖలను మార్చిన కెసిఆర్ పాలను ప్రజలు కోరుకుంటు న్నారని ఆయన అన్నారు.జన్మదిన సందర్భంగా ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో ఎమ్మెల్సీ కవిత తో కెసిఆర్ ని కలిసి పూల మొక్క ని అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.




## పేదల పెన్నిధి తాండ్రకుమార్ ఎంసిపిఐయు నేతల నివాళులు

మిర్యాలగూడ ఫిబ్రవరి 17:-( వార్త మిర్రర్) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భూ పోరాటాల నాయకుడు తాండ్ర కుమార్ మూడవ వర్ధంతి సభ మిర్యాలగూడలో అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య ఎంసిపిఐయు నల్గొండ జిల్లా కార్యదర్శి సైదమ్మ ఎంసీపిఐయు నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శి కాశి మాట్లాడుతూ ఎంసిపిఐయు జెండా నాయకత్వంలో రంగారెడ్డి జిల్లాలో అమరజీవి తాండ్ర కుమార్ నాయకత్వంలో రక్తం చిందించి అనేక బస్తీలు పేదవాళ్లకు ఏర్పాటు చేయడం జరిగింది ఏ అధికారం లేకుండా ఎర్రజెండా చేత పట్టుకొని ప్రజలందరినీ సంఘటితం చేసి ఉద్యమాలు నిర్మించిన గొప్ప నాయకుడు కామ్రేడ్ తాండ్రకుమార్ ఆయన అన్నారు ప్రజా ఉద్యమాలు నిర్మించడమే ఏకైక మార్గమని ఓంకార్ ఇచ్చిన పిలుపునందుకొని పేదవాళ్లందరికీ ఇండ్ల స్థలాలు పంచిపెట్టిన ఎంసీపీఐయు నాయకుడన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన భూమి సమస్యను పరిష్కరించడానికి బదులు పేదవారి భూములను ఇళ్ల స్థలాలను కార్పొరేట్ సంపన్న వర్గాలకు ఫార్మా కంపెనీల పేరుతో లక్షలాది ఎకరాల భూమిని పాలకులు దారా దత్తం చేస్తుందన్నారు భూమి కోసం ఇంటి స్థలం కోసం ఇండ్ల నిర్మాణం కోసం ప్రజలందరూ ప్రజా పోరాటాలకు సన్నద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా నాయకులు భరత్ కిరణ్ జ్యోతి కార్తీక్ సందీప్ కమలమ్మ రవి మల్లేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ లకు ఓట్లు అడిగే అర్హత లేదు

### ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో...ఎంపీ ఈటెల రాజేందర్

మిర్యాలగూడ ఫిబ్రవరి 17:- (వార్త మిర్రర్) ప్రజా సమస్యల పరిష్కారంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పాలకులు పూర్తిగా విఫలమయ్యాయని, ప్రస్తుతం ప్రధాని మోదీ తోనే సుపరిపాలన సాధ్యమవుతుందని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారని ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. సోమవారం వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎంఎల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నల్గొండ జిల్లా మిర్యాలగూడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగసమస్య పరిష్కరించకుండా, యువతను దేశాభివృద్ధిలో బాగం చేయకుండా ముందుకు పోలేమని మోదీ భావించి ప్రభుత్వ స్కూల్స్ తో పాటు ప్రైవేట్ స్కూల్స్ కూడా ల్యాబ్స్ ఏర్పాటుకు నిధులు అందించడంతోపాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించే కంపెనీలకు కేంద్రం రాయితీలు ఇస్తున్నారన్నారు. మోడీ ప్రధానమంత్రి అయిన నాటి నుండి భారతదేశ ఖ్యాతి ప్రపంచ స్థాయికి ఎదిగిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సైతం మోడీ చరిష్మాను గుర్తించి భారతదేశానికి సముచిత స్థానం ఇచ్చారన్నారు. ప్రస్తుతం దేశంలో ఎలాంటి స్కాములు అవినీతి అక్రమాలు లేకుండా దేశ ఆర్థిక స్థితినీ పెంచిసుపరిపాలన అందిస్తున్నారన్నారు. టీచర్లకు అన్నివేళలా అండగా ఉండడంతోపాటు 317 జీఓ కి వ్యతిరేకంగా పోరాటం చేసింది బిజెపి ప్రభుత్వం మాత్రమేనని గుర్తు చేశారు. 317 జీఓ వల్ల టీచర్లు ఆత్మహత్యలు చేసుకున్నా కెసిఆర్ పట్టించుకోలేదనీ అధికారంలోకి రాగానే మారుస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి సప్పుడు చేయడం లేదన్నారు.పదవీవిరమణ డబ్బులు రావాలంటే 10 శాతం లంచం ఇవ్వాల్సిన దుస్థితి నెలకొందనీదాచుకున్న డబ్బులు ఇవ్వమంటే దిక్కులేదనీ ఐదు డిఏలు పెండింగ్, 371 బాధలు పోలేదు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేవనీ విద్య నాశనమయ్యిందనీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ కాలేజీలో ఫీజు రీఎంబర్స్మెంట్ ఇవ్వకుండా కెసిఆర్ మూడేళ్లు కాలయాపన చేస్తే రేవంత్ ఇప్పుడు సంవత్సరన్నరగా పెండింగ్ పెట్టారన్నారు.డబ్బులు విడుదల చేయమంటే రేవంత్ సెటిల్మెంట్ కి రమ్మంటున్నారనీ ఇంతకంటే నీచం ఏమన్నా ఉందా అని ప్రశ్నించారు.



నల్లగొండలో 13 కాలేజీలున్నాయనీ అందులో10 మూతపడగా మరికొన్ని కాలేజీలు నడపలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. అందుకే మూకుమ్మడిగా బీజేపీకి ఓటు వేయాలని నిర్ణయించుకున్నారనీ తెలిపారు. బీజేపీ సర్కార్ వస్తేనే రాష్ట్రం అప్పులు తీరుతాయనీ, విద్య, వైద్యం బాగుపడుతుందని ప్రజలు భావిస్తున్నారన్నారు. విజ్ఞులు, తెలిసిన వాళ్ళు, డ్రైవింగ్ ఫోర్స్ కాబట్టి ఓటు వేసి గెలిపించాలన్నారు. సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యే శాగంపూడి సైదిరెడ్డి, ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా ఇన్చార్జి పాపారావు, రాష్ట్ర అధికార ప్రతినిధి సునీతరెడ్డి. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు, నాయకులు రేపాల పురుషోత్తంరెడ్డి, బంటు సైదులు, ఎడ్ల రమేష్, బంటుగిరి, హనుమంత రెడ్డి, కే అశోక్ రెడ్డి, సీతారాంరెడ్డి, చిలుకూరి శ్యామ్, భరత్ పాల్గొన్నారు

# మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా వారి కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్న బి ఆర్ఎస్ నాయకులు

మిర్యాలగూడ ఫిబ్రవరి 17:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని పార్టీ కార్యాలయములో మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జి అధ్యక్షులు నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యములో మాజీ సిఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్బంగా భారీ కేకు కట్ చేసి పార్టీ శ్రేణులకు స్వయంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తినిపించి మాజీ సిఎం కేసీఆర్ కు జన్మదిన సభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు మాట్లాడుతూ కేసీఆర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నానన్నారు. తదుపరి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు వృక్షార్చనలో భాగంగా మూడు మొక్కలను నాటారు. కార్యక్రమములో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహరెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, ఉద్యమ నాయకులు యడవెల్లి శ్రీనివాసరెడ్డి, ధనావత్ చిట్టిబాబునాయక్, జొన్నలగడ్డ రంగారెడ్డి, మక్దూమ్ పాషా, ఇలియాస్ ఖాన్, పాలుట్ల బాబయ్య, చౌగాని బిక్షం గౌడ్, రఘుమా రెడ్డి, సాధినేని శ్రీనివాసరావు ,షహనాజ్ బేగం, భీమ్లా నాయక్, పెండ్యాల పద్మ, కోదాటి రమ, చిత్రము ఉమా, మాజీద్, పద్మశెట్టి కోటేశ్వరరావు, జిడిఆర్ జానీ, నల్లగంతుల నాగభూషణం, చందు, ఐల వెంకన్న, పట్టాభి, పందిరి వేణు, పూనాటి లక్ష్మీనారాయణ, గుడిసె దుర్గ ప్రసాద్, బారెడ్డి అశోక్ రెడ్డి, జేరిపోతుల రాములు గౌడ్, పేరాల కృపాకర్ రావు, చిన్నం రమేష్ బాబు, ఎండి షోయబ్, అంజి, దయదా వెంకటేష్, వరకాల సురేష్, ఏడుకొండలు, జానకి రెడ్డి, గంగుల బిక్షం ,పరమేష్, నందకిషోర్, జన్నపాల కిరణ్, మన్నెం శ్రీనివాసరెడ్డి, రాందాస్, ధనావత్ వెంకటేశ్వర్లు, శ్రీను నాయక్, కొరియా తండా, మాలావత్ రవీందర్ నాయక్, నల్ల సామేలు,



వేణుగోపాల్ ,ఎలుగుబెల్లి నాగరాజు ,నేరెళ్ల శివ, కొర్రపిడత లింగారాజు, నాగవెల్లి యాదగిరి, రాబర్ట్ ,అంజన్ రాజు, చలికంటి యాదగిరి, పాలారపు సత్యనారాయణ, కుర్ర శ్రీను నాయక్, బంటు నాగయ్య, లింగంపల్లి చిరంజీవి, రవి, ఎస్డి, శివ, గోవింద్ రెడ్డి, ఈశ్వర చారి, దినేష్, గౌతమ్, మాచర్ల అంజయ్య, అన్నపర్తి గంగాధర్, మిర్యాల మధుసూదన్ ,ఎర్ర శ్రీను, ధనమ్మ, హరిబాబు, వాజిద్, వింజం శ్రీధర్, నంద్యాల శ్రీరామ్ రెడ్డి, గంధం సైదులు, గంగుల బిక్షం, ఐలేని రామకృష్ణ, జక్కా నాగేశ్వరరావు, షేక్ ఫయాజ్ ఉన్నారు..

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

### - జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్

కొండమల్లేపల్లి ఫిబ్రవరి 17 వార్త మిర్రర్ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ 7వ డివిజన్ మహాసభ స్థానిక శ్రీ క్రాంతి జూనియర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించడం.ఈ డివిజన్ మహాసభకు ముఖ్యఅతిథిగాఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ హాజరై ప్రసంగించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందుకు ఎన్నికల మేనిఫెస్టోలో విద్యార్థులకు ఇస్తానన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రాష్ట్రంలో 8,350 కోట్లు పెండింగ్లో ఉంటే పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు ఏ విధంగా ముందుకు పోతాయో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా మరో విద్యా సంవత్సరం ముగియడానికి వస్తున్న గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో నుండి బకాయిల ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇప్పటివరకు విడుదల చేయకుంటే భవిష్యత్తులో పరీక్షలు ముగియడానికి వస్తున్నాయి. పై చదువులకు పోవాలంటే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రాకుండా విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వడం కుదరదని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని హెచ్చరించారు.భారత విద్యార్థి పేడరేషన్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మహాసభలు ప్రారంభం అయ్యాయి.భవిష్యత్లో. తెలంగాణ రాష్ట్ర మహాసభలు ఖమ్మం జిల్లాలో జరగబోతున్నాయి.ఈ మహాసభల లో దేశంలో రాష్ట్రంలో పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై సమగ్రంగా చర్చించి విద్యార్థుల హక్కుల కోసం తెలంగాణ రాష్ట్రంలో ఒక ఛాంపియన్ లాగా ఎస్ఎఫ్ఐ పోరాటం నిర్వహిస్తుందని హెచ్చరించారు . దేశంలో బిజెపి ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసం కంగనగట్టుకుందని దేశ బడ్జెట్లో విద్యారంగానికి 1, 28650 కోట్లు ఏ విధంగా సరిపోతాయో దేశ ప్రధాని సమాధానం చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది. విద్యారంగంలోకి మతోన్మాద కాషాయకరణ భావజాలను తెప్పించడం కోసం బిజెపి ప్రభుత్వం




పని చేస్తుందన్నారు. భవిష్యత్తులో దేశవ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా సమరశీల పోరాటాలు నిర్వహించడానికి విద్యార్థులందరిని ఏకం చేసి పోరాటాలను ఉధృతం చేసి విద్యార్థులు ప్రధాన హక్కుల సాధనకై ఉద్యమిస్తామని సందర్భంగా తెలియజేయడం జరిగింది. నల్గొండ జిల్లా మహాసభలు ఫిబ్రవరి 19, 20 తేదీలలో నిర్వహించడం జరుగుతుంది ఈ మహాసభల్లో నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగా సమస్యలను అధ్యయనం చేసి దేవరకొండ డివిజన్ విద్యారంగ సమగ్ర అభివృద్ధి కోసం భవిష్యత్ కరాచరణ తయారు చేయడం కోసం ఈ మహాసభలు వేదిక కానున్నాయని అన్నారు. భవిష్యత్ లో దేవరకొండ డివిజన్ వ్యాప్తంగా విద్యార్థులందరి బలమైన పోరాటాలు నిర్వహించాలని పిలుపు నివ్వడం జరిగింది.అనంతరం నూతన ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా జల్లెల ఇద్ది రాములు, బుడిగ వెంకటేష్ తో పాటు 17 మందిని ఏకగ్రీవంగా కమిటీని ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్ నాయక్ దేవరకొండ డివిజన్ నూతన అధ్యక్ష కార్యదర్శులు జల్లెల ఇద్ది రాములు బుడిగ వెంకటేష్ పొట్ల రాకేష్ కొండే పోగు నతానియల్ జై చరణ్ యోగి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై పోరాటం తప్పదు

### టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య

కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి 17:రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మాత్రమేనని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య అన్నారు.రాబోయే రోజుల్లో జర్నలిస్టుల సమస్యలు,సంక్షేమంపై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన పోరాటాలు నిర్వహించాలని అన్నారు.సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ కమిటీ సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మామిడి సోమయ్య మాట్లాడుతూ, దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలు చేసేందుకు ఫెడరేషన్ నాయకత్వం రాష్ట్రవ్యాప్తంగా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోగానీ,దేశంలో గానీ జర్నలిస్టుల పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని, హక్కులు హరింపబడుతున్నాయని, పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలో కొనసాగిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని,జీవో 239 సమీక్ష పేరుతో కమిటీ వేసి కాలయాపన చేస్తుందని విమర్శించారు.జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు,పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు,జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం



తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,బండి విజయ్ కుమార్,కార్యదర్శి జగదీష్,నేషనల్ కౌన్సిల్ సభ్యులు దేవేందర్,జిల్లా కార్యదర్శి సైదులు,జిల్లా కమిటీ సభ్యులు మల్లేష్,నరేష్, నరసింహారెడ్డి, ఆంజనేయులు, లక్ష్మణ్,భరత్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలో ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ప్రారంభించారు.రంగారెడ్డి జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో మార్చి నెలాఖరు నాటికి ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని,నియోజకవర్గ మహాసభలు పూర్తి చేసి ఏప్రిల్ మొదటివారంలో జిల్లా మహాసభలు జరపాలని సమావేశం తీర్మానించింది.



## అనారోగ్యంతో మృతి చెందిన యువకుని కుటుంబానికి ఆర్థిక చేయూత

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 17 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన గుర్రం గంగారాం ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందారు. సోమవారం రోజున గంగారాం కుటుంబ సభ్యులకు గ్రామ యువకులు, పవర్ హాండ్స్ యూత్, ప్రవాసీలు, కులస్తులు కలిసి వారికి తోచిన విధంగా ఆర్థిక సాయం చేశారు. అందరు కలిసి చేసిన ఆర్థిక సాయం మొత్తం రూ.30,000/- ముప్పది వేల రూపాయలు మృతుని కుటుంబానికి నాయకులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆడెపు సురేష్, పాత్రికేయులు తిరుమల శంకర్, మారంపెల్లి రవి తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 17 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గాజుల మనోజ్ ఇటీవలే ఆత్మహత్య చేసుకుని మరణించడం జరిగింది. ఉన్న ఒక్క కొడుకు మరణించడంతో తల్లిదండ్రులు పెద్దదిక్కు కోల్పోయారు. రాయికల్ పట్టణా శ్రీ నవదుర్గ సేవాసమితి మార్కండేయ నగర్ సేవాసమితి భవాని దీక్షా సభ్యుడు కావడం తో భవాని మాల సభ్యులు మరియు కమిటీ సభ్యుల తరఫున 31600/-రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ నవదుర్గ సేవాసమితి అధ్యక్షులు గంట్యాల ప్రవీణ్, ఉపాధ్యక్షులు జోపువారు మధు, శ్రీరాముల సాయి , ప్రధాన కార్యదర్శి మోర చైతన్య, కోశాధికారి సంఘ రాము, గౌరవ అధ్యక్షులు ముంజ సుజిత్, సేవాసమితి సభ్యులు మ్యాకల భాను, బూర్ల గోపి, అనుమల్ల సాయి , బొమ్మకంటి నవీన్, సుంటిగికర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కి ఘన స్వాగతం పలికిన కెఎల్ఆర్

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( ధనుంజయ్ నేత ) ..ఫిబ్రవరి :17 : తెలంగాణ రాష్ట్ర యువ క్రాంతి బునియాధ్ ట్రైనింగ్ క్యాంప్ కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి ఘన స్వాగతం పలికిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచెన్న లక్ష్మారెడ్డి, టీపీసీసీ సభ్యులు భాస్కర్ రెడ్డి , మహేశ్వరం మండలం ఐ ఎన్ టి యు సి కార్మిక శాఖ అధ్యాక్షులు నడికుడ శివ, బొక్క జంగారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, రాజరాజేశ్వరి దేవాలయం చైర్మన్ అల్లే కుమార్, మంత్రి బాలరాజ్, ప్రశాంత్ రెడ్డి, లాజర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్‌కార్డులేని భూమిలేని పేదలందరికీ 12వేల రూపాయలు ఇవ్వాలి

### రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ డిమాండ్




కొండ మల్లేపల్లి ఫిబ్రవరి 17 వార్త మిర్రర్: జాబ్ కార్డు కలిగి జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో పనిచేసిన కూలీలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేల రూపాయలు ఇస్తానన్న ప్రభుత్వ ప్రతిపాదనను విరమించుకొని భూమిలేని ప్రతి పేద కుటుంబానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. సోమవారం నాడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి మండలం చిన్న అడిశర్లపల్లి గ్రామంలో ఇంటింటికి సంగం సభ్యత్వం నమోదు కార్యక్రమంలో పాల్గొంటూ వ్యవసాయ కార్మికుల స్థితిగతులను తెలుసుకోవడానికి ఇంటింటికి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల ముందు భూమిలేని ప్రతి కుటుంబానికి 12 వేల రూపాయలు ఇస్తానని చెప్పి నేడు జాబు కార్డుకు, ఉపాధి హామీ పనికి లింకు పెట్టడం కరెక్ట్ కాదని అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం జాబు కార్డు కోసం దరఖాస్తు చేసుకుంటే జాబ్ కార్డు ఇవ్వడం లేదని చట్టం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వమే దానిని అమలు చేయకపోతే ఎట్లా అని ప్రశ్నించారు. ఇప్పటికే పేదలు గతంలో ప్రభుత్వం ఇచ్చిన చెట్లు,పుట్టలు, గుట్టలకు సంబంధించిన భూములకు రైతు భరోసా కింద డబ్బులు ఇవ్వడంలేదని మరోపక్క భూమి ఉందనే పేరుతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కూడా ఇవ్వడం లేదని మరి ఇలాంటి పేదల పరిస్థితి ఏమి కావాలో ప్రభుత్వమే తీర్చాలని అన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, నూతన రేషన్ కార్డులు, పెన్షన్స్ కోసం అనేకమంది ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రభుత్వము అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇల్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని, రేషన్ షాపుల ద్వారా కూడా 14 రకాల నిత్యవసర సరుకులను అందించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలుగా నూటికి 70 శాతం మంది మహిళలు పనిచేస్తున్నారని వారందరికీ కనీస కూలి రోజుకు 800 రూపాయలు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కూడా కల్పించాలని, వ్యవసాయ కూలీలకు వైద్యం కూడా ఉచితంగా అందించాలని వారు డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంఘము నాయకులు కావలి కృష్ణయ్య కూలీలు కూర ఈదమ్మ కే లక్ష్మయ్య కడారి నారయ్య సి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## కరాటే పోటీలలో బంగారు పతకం సాధించిన విజ్ డమ్ విద్యార్థులు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 17 : రాజన్నసిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలో ఆదివారం జరిగిన స్పార్క్ కుంగ్ ఫు అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఫస్ట్ లెవెల్ ఆల్ స్టైల్ కుంగ్ ఫు కరాటే ఛాంపియన్ షిప్ లో స్పార్కింగ్ విభాగంలో జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన విస్డమ్ హై స్కూల్ విద్యార్థులు పడకంటి జాహ్నవి, కండ్లపల్లి శశాంక్, కండ్లపల్లి సుశాంత్ లు అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. వీరితోపాటు దినేష్, సాహిత్య గోల్డ్ మెడల్, లాస్య, ప్రియ సిల్వర్ మెడలు సాధించారు. ఈ సందర్భంగా వీరిని పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి, కరాటే మాస్టర్ కనుక ప్రభాకర్, ప్రవీణ్ లు అభినందించారు. భవిష్యత్తులో జాతీయస్థాయిలో గెలుపొందాలని ఆకాంక్షించారు.



### ఢిల్లీని వణికించిన భూకంపం..

## ఉత్తర భారతదేశంలో పలు నగరాల్లో ప్రకంపనలు

**ఈ తెల్లవారుజామున 5.36 గంటల ప్రాంతంలో ప్రకంపనలు**

**రిక్టర్ స్కేలుపై 4.0గా తీవ్రత గుర్తింపు**

**ఢిల్లీలో భూమికి 5 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం గుర్తింపు**

**ఘజియాబాద్‌లో ఊగిపోయిన భవనం**

ఈ తెల్లవారుజామున ఢిల్లీ వాసులను భూకంపం భయపెట్టింది. ఉదయం 5.36 గంటలకు రాజధాని, దాని చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై దాని తీవ్రత 4.0గా నమోదైంది. ఢిల్లీలోనే భూకంప కేంద్రాన్ని గుర్తించారు. భూమికి 5 కిలోమీటర్ల లోతున భూంకంపం సంభవించినట్టు జాతీయ భూంకంప కేంద్రం తెలిపింది. ఢిల్లీలో ఇప్పుడే భూకంపం సంభవించిందని ఆపద్ధర్మ ముఖ్యమంత్రి అతిశీ తెలిపారు. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని, అందరూ క్షేమంగా ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. కాగా, భూంకంపం కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్టు సమాచారం లేదు. భూ ప్రకంపనల కారణంగా ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో అన్నీ ఊగిపోయాయని, ప్రయాణికులు భయంతో పరుగులు పెట్టారని రైల్వే స్టేషన్ వ్యాపారి ఒకరు తెలిపారు. రైలు భూమి కింది నుంచి వెళ్తున్నట్టు అనిపించిందని స్టేషన్‌లోని ప్రయాణికులు పేర్కొన్నారు. ఇక, ఘజియాబాద్‌లోనూ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. భవనం మొత్తం ఊగినట్టు ప్రత్యక్ష సాక్షి ఒకరు తెలిపారు. గతంలో ఎప్పుడూ ఇలా చూడలేదని ఆయన పేర్కొన్నారు.

### కుంభమేళాలో కొనసాగుతున్న భక్తుల తాకిడి...

## 52 కోట్ల మంది పుణ్యస్నానాలు

**ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న మహాకుంభమేళాకు రికార్డుస్థాయిలో భక్తులు**

**జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా**

**ఈ నెల 26 వరకు కొనసాగనున్న ఆధ్యాత్మిక కార్యక్రమం**



యూపీలోని ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు పోటెత్తుతున్నారు. కోట్లాదిగా త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారు. ఈ క్రమంలో కుంభమేళా ప్రారంభమైన గత నెల 13వ తేదీ నుంచి ఇప్పటి వరకూ రికార్డు స్థాయిలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌ను సందర్శించినట్లు అధికారులు వెల్లండించారు. త్రివేణి సంగమంలో ఇప్పటి వరకూ 52 కోట్ల మందికిపైగా భక్తులు పుణ్య స్నానాలు ఆచరించినట్లు యోగి ఆదిత్యనాథ్ సర్కార్ ప్రకటించింది. దీంతో ప్రపంచంలోనే ఇంత మంది భక్తులు పాల్గొన్న మొదటి కార్యక్రమంగా కుంభమేళా రికార్డు సృష్టించింది. కాగా, జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా... ఈ నెల 26 వరకు కొనసాగనుంది. దాదాపు 45 రోజుల పాటు జరిగే ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రపంచం నలుమూలల నుంచి దాదాపు 40 కోట్ల మంది భక్తులు వస్తారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ముందుగా అంచనా వేసింది. అయితే, అంచనాలకు మించి భక్తులు తరలివస్తున్నారు.



## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణంలో పాల్గొన్న బిఆర్ఎస్ నేతలు క్యామ మల్లేష్-దూదిమెట్ల బాలరాజ్ యాదవ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : ఆలేరు నియోజకవర్గం తుర్కపల్లి మండల పరిధిలోని ములకలపల్లి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించిన. శ్రీ భ్రమ రాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు మరియు శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర మ హోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇం చార్జ్ క్యామ మల్లేష్, చిప్స్ అండ్ గోట్ డెవలప్మెంట్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యా దవ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ములకలపల్లి గ్రామ ప్రజలు, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి భక్తులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# రాష్ట్రంలో 'కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో, ఊడుతుందో'.. బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

కరీంనగర్: కాంగ్రెస్ అంటేనే బాకీల సర్కార్..మేధావులారా.. బాకీల సర్కార్‌ను బండకేసి బాదండి' అంటూ బీజేపీ కేంద్రమంత్రి బండిసంజయ్ పిలుపునిచ్చారు. కరీంనగర్ బీజేపీ మండలాధ్యక్షులతో నిర్వహించిన టీచర్ ఎమ్మెల్సీ సమావేశంలో బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్‌రెడ్డి తీరును చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో, ఊడుతుందో తెలియని పరిస్థితి. కొందరు మంత్రులు ప్రతి పనికి 15 శాతం కమిషన్ దండుకుంటున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ కేబినెట్ మంత్రుల్లో, ఎమ్మెల్యేల మధ్య చీలిక వచ్చింది. కుల గణనతో కాంగ్రెస్ కొరివితో తలగొక్కోంటోంది. కాంగ్రెస్ అంటేనే బాకీల సర్కార్..నిరుద్యోగులకు 56 వేల నిరుద్యోగ భృతి.2 లక్షల ఉద్యోగాల బాకీ.. ప్రతి విద్యార్థికి 5 లక్షల భరోసా కార్డు బాకీ. 18 ఏళ్లు నిండిన ప్రతి యువతికి స్కూటీ బాకీ. ప్రతి టీచర్లు సహా ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి నాలుగు డీఏలు బాకీ. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి రెండో పీఆర్సీ బాకీ. ప్రతి విద్యార్థికి, కాలేజీ యాజమాన్యానికి ఫీజు రీయింబర్స్ మెంట్ బాకీ.ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఓల్డ్ పెన్షన్ స్కీం బాకీ. జీపీఎఫ్‌లో దాచుకున్న డబ్బులు కూడా బాకీ. మేధావులారా..బాకీల సర్కార్‌ను బండకేసి బాదండి. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ గెలవబోతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల తరువాత తెలంగాణలో అధికారంలోకి వచ్చేదాకా ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించేది బీజేపీదే. బీఆర్ఎస్ పనైపోయింది. అందుకే అభ్యర్థిని కూడా నిలబెట్టలేకపోయింది. కాంగ్రెస్‌తో కుమ్మక్కై బీజేపీని ఓడించాలని బీఆర్ఎస్ చూస్తోంది. బీసీల్లో ముస్లింలను చేర్చి బీసీలను మోసం చేస్తున్నారు. ఇంత జరుగుతుంటే సంఘాలు ఎందుకు స్పందించడం లేదు?.ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి కొమ్ముకాయడమే కుల సంఘాల పనా?' అని బండి సంజయ్ హాట్ కామెంట్స్ చేశారు.





## పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నామైల్ అంజిరెడ్డి గెలుపు కై బిజెపి నాయకుల ప్రచారం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 17 : ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి చిన్నమైల్ ని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని రాయికల్ పట్టణ కేంద్రంలోని గ్రాడ్యుయేట్ ఓటర్లను 5 వ వార్డు లో వారి వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి బొడుగం శ్రీకాంత్ రెడ్డి, పట్టణ కన్వీనర్ సామల సతీష్, రాష్ట్ర కార్యదర్శి కురుమ మల్లారెడ్డి, కూనరపు భూమేశ్, బూత్ అద్యక్షుడు శేఖర్, దాసరి రాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.